## అర్హులందరికీ ఆసరా పెన్షన్లు ఇవ్వాలి : నరోత్తం



మాట్లాడుతున్న నరోత్తం

**జహీరాబాద్, ఆగస్టు 29, ప్రభాతవార్త :** 57 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరికి వృద్ధాప్య ఆసరా పెన్షన్‌ను ఇస్తామని ఎన్నికల సందర్భంగా కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ప్రకటించి ఓట్లు దండుకున్నాక ఆ విషయమే మరిచి పోయి ప్రజా కంఠకుడిగా మారాడని టిపిసిసి సభ్యులు వై నరోత్తం ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం పట్టణంలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో నరోత్తం మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలలో 4 సార్లు పెన్షన్‌ల కోసం ధరఖాస్తు చేసుకోవాలని ప్రజలను మభ్యపెట్టారని వాపోయారు. పెన్షన్ పేరు చెప్పి అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి అం దరికి పెన్షన్‌లు ఎందుకు ఇవ్వడంలేదని ప్రశ్నించారు. మండల కో-ఆప్షన్ సభ్యులు మైనోద్దీన్,నాయకులు యండి యూసుఫ్, నబి పటేల్ ఉన్నారు.



మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

వార్త

## ఆగస్టులోపు ఓపెన్ విద్యకు దరఖాస్తుల ఆహ్వానం



కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

**జిన్నారం, ఆగస్టు 29, ప్రభాతవార్త:** ఆగస్టు 31వ తారీఖులోపు ఓపెన్ టెన్త్, ఇంటర్ మీడియట్‌లో చదువుకునేందుకు ధరఖాస్తులు చేసుకోవాలని ఓపెన్ స్కూల్ జిల్లా కో-ఆర్డినేటర్ వెంకటస్వామి పేర్కొన్నారు. మండలంలోని ఆయా పాఠశాలలను సందర్శించిన సందర్భంగా వెంకటస్వామి మాట్లాడుతూ 15 సంవత్సరాల వయసు నిండి మధ్యాలో చదువు మానేసిన వారు ఓపెన్ స్కూల్‌లో విద్యను అందుకునే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు నరేంద్రబాబు, అసిస్టెంట్ ఏఐ కో-ఆర్డినేటర్ వి భూపాల్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



రన్‌ను జెండా ఊపి ప్రారంభిస్తున్న మంత్రి హరీష్‌రావు

## విద్యతో పాటు క్రీడలు ముఖ్యం

### మంత్రి హరీష్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** రాబోయే రోజుల్లో సిద్దిపేటలో అన్ని క్రీడలకు కావాల్సిన వసతుల కల్పనకు తన వంతు చర్యలు తీసుకుంటానని రాష్ట్ర అర్థిక, అరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నిరు. జిల్లా కేంద్రంలోని కోమటిచెరువు నెక్లెస్ రోడ్డులో జాతీయ క్రీడా దినోత్సవాన్న పురస్కరించుకుని సోమవారం 2 కే రన్‌ను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలోనే 400 మీటర్ల రన్నింగ్ ట్రాక్‌ను అందుబాటులోకి తేవడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు విద్యతో పాటు క్రీడాలు కూడా అంతే ముఖ్యమన్నారు. సమాజం ఇప్పుడిప్పుడు యోగా, క్రీడల పట్ల ఆసక్తి కనబరుస్తుంద్నారు. జిల్లా కేంద్రంలో క్రికెట్ స్టేడియం, పుట్ బాల్, వాలీబాల్ అకాడమీ ఏర్పాటు చేసుకున్నామన్నారు. అనంతరం రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో క్రీడలకు క్రీడాకారులను తీర్చిదిద్దిన కోచ్‌లు, క్రీడాకారులకు బహుమతులు అందించి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి, స్పోర్ట్స్ క్లబ్ కన్వీనర్ పాల సాయిరాం, మార్కెట్ కమిటీ చైర్మన్ మచ్చ విజితవేణుగోపాల్‌రెడ్డి, కౌన్సిలర్లు, పార్టీ శ్రేణులు, క్రీడాకారులు తదితరలు పాల్గొన్నారు.

### జాతీయ క్రీడాకారులకు సన్మానం

జాతీయ క్రీడా దినోత్సవం మేజర్ ధ్యాన్‌చంద్ జన్మదినం సందర్భంగా జిల్లా కేంద్రంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో గత యేడాది జాతీయ స్థాయిలో పాల్గొన్న క్రీడాకారులను ఘనంగా సన్మానించారు. క్రీడాకారులు బి.కావ్య, అంజలి, పావని, రవళి, ఐశ్వర్య,రాహుల్, భరత్, గాయత్రి, అజయ్‌కుమార్, అంజలి, నగ్మా, లావణ్య, కీర్తి, అజయ్ చరణ్,అఖిల, వళిక, సోని, చేతన్, చేతన్‌లను మంత్రి ఘనంగా సన్మానించారు. టిఆర్‌ఎస్ యూత్ అధ్యక్షులు డాక్టర్ రెడ్డి ప్రభాకర్‌రెడ్డి క్రీడాకారులకు బహుమతులను స్పానర్ చేశారు. కార్యక్రమంలో తోట సతీష్, కదుర్ల హరికిషన్, రాజమౌళి, మురళీధర్, రఫత్, సత్యనారాయణరెడ్డి, రామ్ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి



దరఖాస్తులను స్వీకరిస్తున్న జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించడానికి తగు చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి అధికారులను అదేశించారు. జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జీలను స్వీకరించి మాట్లాడారు. ప్రజావాణిలో దరఖాస్తులు చేసుకున్న బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలన్నారు. పెండింగ్ అర్జీలపై అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించి సత్వరమే అన్నింటిని పరిష్కరించాలన్నారు. అర్జీదారుడు మళ్లి తిరిగి అర్జీ పెట్టుకోకండా పరిష్కారం చూపాలన్నారు. జిల్లా స్థాయి అధికారులు విధిగా ప్రజావాణి కార్యక్రమానికి హాజరు కావాలన్నారు. ప్రజావాణిలో డబుల్‌బెడ్ రూం ఇండ్లు, అసరా పింఛన్లు తదితర సమస్యలపై 51 ఫిర్యాదులు వచ్చాయి. కార్యక్రమంలో డిఆర్వో చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక విద్యకు పునాది తొలిమెట్టు

### -మండల విద్యాధికారి అంజయ్య



ప్రధానోపాధ్యాయురాలు బి.మమతతో మాట్లాడుతున్న ఎంఇవో

**సదాశివపేట, ఆగస్టు 29, ప్రభాతవార్త:** సదాశివపేట మండలంలోని ముభారక్‌పూర్-బి ప్రాథమిక పాఠశాలలను సోమవారం మండల విద్యాధికారి అకస్మత్తుగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులు 100శాతం హజరైయ్యారన్నారు. తరగతి వారి సామర్థ్యాల సాధనకు తొలిమెట్టు కార్యక్రమం ఈ నెల 16నుండి అమలులోకి వచ్చిందని ఉపాధ్యాయులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేస్తే ప్రాథమిక విద్యకు తొలిమెట్టు పునాది అవుతుందన్నారు. మండలంలోని అన్ని పాఠశాలల్లో తప్పనిసరిగా బేస్‌లైన్ పరీక్ష నిర్వహించి విద్యార్థుల సామర్థ్యాలను రిజిస్టర్‌లో నమోదు చేయాలన్నారు. వార్షిక, యూనిట్ ప్రణాళిక, పిరియడ్ ప్రణాళిక తప్పనిసరి ప్రతి ఉపాధ్యాయుడు వ్రాయాలన్నారు. వారంలో 5రోజులు బోధన చేసి 6వ రోజు మూల్యంకనం చేసి రిజిస్టర్లో నమోదు చేయాలని సూచించారు. ప్రధానోపాధ్యాయురాలు బి.మమత, సిఆర్‌పి రాజేశ్వర్ పాల్గొన్నారు.

## 4న జరిగే బహిరంగ సభను విజయవంతం చేయండి

### -సిపిఐ జిల్లా కార్యదర్శి సజ్జల

**సదాశివపేట, ఆగస్టు 29, ప్రభాతవార్త:** సెప్టెంబర్ 4న నిర్వహించే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని సోమవారం సదాశివపేటలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి సజ్జల సభకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి కోసం భుక్తికోసం వెట్టి చాకిరి విముక్తి కోసం నాడు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ద్వారా నిజాం నుంచి దాదాపు 10లక్షల ఎకరాల భూమి లాక్కొని పేదలకు పంపిణి చేసిన ఘనత చరిత్ర సిపిఐదేనన్నారు. ఈ బహిరంగ సభకు సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకటరెడ్డి తదితరులు పాల్గొంటారన్నారు. అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా ఎంప్లాయిస్ సిపిఐ మండల కార్యదర్శి శంకరప్ప, సిపిఐ పట్టణ సాగర్, సిపివినోద, మహిళా సమాఖ్య నాయకురాళ్ళు లక్ష్మి, రుభీనా బేగం, రాములుగౌడ్, వేణు, నారాయణ, మద్దికుంట రమేష్, రాధిక తదితరులు పాల్గొన్నారు.

# టేక్మాల్‌లో టీచర్ల పనితీరు అస్తవ్యస్తం

- వంతుల వారీగా విద్యాబోధన
- అధికారుల పర్యవేక్షణ కరువు
- గాడి తప్పుతున్న విద్యాబోధన

**రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధి కోసం కోట్లాది రూపాయలను ఖర్చు చేస్తుంది. విద్యార్థులకు విద్యా బుద్దులు నేర్పేందుకుగాను గాను నియమించిన ఉపాధ్యా యుల నిర్లక్ష్యపు జబ్బు, వక్ర బుద్ధితో విద్యావ్యవస్థ అస్తవ్యస్తంగా మారుస్తుంది. అడిగే వారు ఎవరు లేరన్నా ధీమాతో వారి విధుల పట్ల నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తూ వంతుల వారిగా విధులకు హాజరవుతూ ఔరా అనిపిస్తున్న కొత్త ఉపాధ్యాయుల ట్విస్ట్ చూడతరమా.. విద్యాధికారులు పర్యవేక్షణ కరువై సర్కారు బడులు గాడితప్పుతున్న వైనంపై ప్రభాతవార్త ప్రత్యేక కథనం.**



ఉపాధ్యాయులు లేకుండానే విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయిస్తున్న గ్రామస్తులు



ధనూరలో ఏడుగురికి ముగ్గురు ప్రతిజ్ఞ సమయంలో హాజరు

**టేక్మాల్, ఆగస్టు 29 ప్రభాతవార్త:** టేక్మాల్ మండలంలో ఉపాధ్యాయుల పనితీరు అస్తవ్యస్తంగా ఉంది. మండలంలో 58 పాఠశాలలు ఇందులో 40 ప్రాథమిక పాఠశాలలు, 6 ప్రాథమికోన్నత పాఠశాలు, 7ఉన్నత పాఠశాలలు, కస్తూర్బా పాఠశాల, ఆదర్శ, ఆశ్రమ పాఠశాలతో పాటు, రెండు ప్రవేటు పాఠశాలున్నాయి. ఇందులో 184 ఉపాధ్యాయులకు గాను 152 మంది ఉపాధ్యాయులు విధుల్లోనఉండగా మిగతా 32 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. 2488 మంది విద్యార్థులు, 2291 మంది విద్యార్థినులు మొత్తం 4779 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. ఇంత వరకు అంతా బాగానే ఉంది, మెదక్ జిల్లాలో రెగ్యులర్ విద్యాధికారులు లేక పోవ దంతో జిల్లాలోని 21 మండలాలకు ముగ్గురు ఎంఇఓలున్నారు. ముందే ఎంఈఓల కొరత ఉండేది. కాగా ఇటీవల చేసిన జోనల్ ట్రాన్స్‌ఫర్‌లో భాగంగా కొందరు ఇతర జిల్లాలకు బదిలీ కావడంతో పరిస్థితి దారుణంగా మారింది. టేక్మాల్ మండలంలోని ఆయా పాఠశాలల్లో ఉపాధ్యాయులుగా విద్యాబోధన చేస్తున్న 108 మంది వరకు సిద్దిపేట జిల్లాలకు చెందిన వాళ్లే ఉన్నారు. వీరి విద్యాబోధన దేవుడేరుగు.. కానీ వీళ్ల పనితీరు మాత్రం హస్యాస్పందంగా ఉంటుంది. సిద్దిపేట పరిసర ప్రాంతాల నుంచి రోజు ఒక వాహనాన్ని మాట్లాడుకొని రావడం, పోవడంతో పాటు సమయం10 గంటలు దాటిపోవడంతో పాటు విధులకు డూమ్మా కొట్టడం లాంటివి పరిపాటిగా మారింది. టేక్మాల్ మండలంలోని కొన్ని పాఠశాలలను ప్రభాతవార్త విజిట్ చేసింది. దాదాయపల్లి ప్రాథమిక పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులు ఒకరు సెలవులో ఉన్నారు. అదే సమయంలో పాఠశాలకు వచ్చిన మండల పరిషత్ ఉపాధక్షురాలు మంజుల, గ్రామ నాయకులు రాజు, దుర్గయ్యలు, పాఠశాలలో ఇటీవల పెట్టుకున్న ప్రైవేట్ వలాంటర్లతో వచ్చిన విద్యార్థులచే ప్రేర్ చేయించారు. మాల్కాపూర్ పాఠశాలకు వెళ్లగా అక్కడ ఒక ఉపాధ్యాయులు హాజరు కాగా, మరో ఉపాధ్యాయుడు ఆలస్యంగా విధులకు హాజరు అయ్యారు. ధనుర ఉన్నతపాఠశాలలో 7 ఉపాధ్యాయులకు గాను ప్రేర్ సమయంలో కేవలం ముగ్గురు మాత్రమే హాజరయ్యారు. కోరంపల్లి ప్రాథమిక పాఠశాలలో 4 ఉపాధ్యాయులకు గాను ఇద్దరు హాజరు కాగా మరో ఇద్దరు లోకల్ ఉపాధ్యాయులు రాక పోవడం జరిగింది. సర్మాన్‌కుంట పాఠశాలలో ఉన్న ఇద్దరు ఉపాధ్యాయులు సెలవులో ఉన్నారు. గొల్లగూడెం పాఠశాల నుంచి ఉపాధ్యాయున్ని డిప్యూటేషన్ వేశారు. ఆయన కాస్తా అడుకుంటు పాడుకుంటూ నెమ్మదిగా 9:30 ఉపాధ్యాయుడు ఆలస్యంగా విధులకు హాజరయ్యారు. కొన్ని పాఠశాలల్లో ఇద్దరు ఉపాధ్యాయులుండగా వంతుల వారీగా విధులకు హాజరతూ విద్యాబోధనను మమ అనిపిస్తున్నారు. ఇదే మిటని గ్రామస్తులు, గ్రామ యువకులు, నాయకులు నిలదిస్తే ఈరోజే ఆలస్యమైంది దారిలో ఉన్నాం అంటూ సమాధానం చెపుతూ కాలం గడుపుతున్నారు. మరికొంత మంది ఉపాధ్యాయురాళ్లు ఏకంగా కంట తడి పెడుతున్నారు. మాకు సమస్యలు చాల ఉన్నాయంటూ వారి కుటుంబ కథలు చెబుతున్నారు. వంతుల వారిగా విధులను నిర్వర్తిస్తున్న ఉపాధ్యాయులకు ఇంచార్జ్ అధికారుల మద్దతు ఉందా..? లేక వారి ఇష్టానుసారంగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారా..? అనుమానాలను వ్యక్తం అవుతున్నాయి. విద్యాబుద్దులు నేర్పే తమ ఉపాధ్యాయులు విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించంతో పేద విద్యార్థులను ఈ స్కూళ్లకు పంపాల వద్ద అనే ఆలోచనలో విద్యార్థుల తల్లిదండ్రులు సతమతం అవుతున్నారు.

### విధుల పట్ల నిర్లక్ష్య వహిస్తే చర్యలు

#### మండల ఇంచార్జ్ విద్యాధికారి నిలకంఠం

నేను 7మండల ఇంచార్జ్‌గా కొనసాగుతునానన్నారు. విధులపట్ల నిర్లక్ష్యం వహించే వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. సమయ పాలన తప్పని సరిగా పాటించాలన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఉపాధ్యాయులకు మోమోలు అందజేస్తామని అన్నారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

## అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్



మట్టి వినాయకుల ప్రతిమలను పంపిణీ చేస్తున్న అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్

**మెదక్ మున్సిపాలిటీ, ఆగస్టు29 ప్రభాతవార్త:** పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, పర్యావరణాన్ని కాపాడేందుకు అందరూ విధిగా మట్టి వినాయకులను వాడాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ సూచించారు. వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం కలెక్టరేట్ ఆవరణలో అదనపు కలెక్టర్ రమేష్‌తో కలిసి జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో కాలుష్య నియంత్రణ మండలి వారి సౌజ్యంతో పర్యావరణ పరిరక్షణ కోసం తయారు చేసిన మట్టి వినాయకుల ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడుకనేందుకు మట్టి గణపతులనే పూజిద్దామని, రంగు విగ్రహాలను మానేద్దామని ప్రజలకు హితవు పలికారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో పర్యావరణానికి విఘాతం కలిగించే విధంగా తయారు చేసే రంగురంగుల వినాయకులను కాకుండా మట్టితో తయారు చేసిన గణపతి ప్రతిమలను పూజించాలని అన్నారు. మట్టి వినాయకులను ఉపయోగించడం వలన నీటి కాలుష్యం నివారించడంతో పాటు నిరద్యోగ కుమ్మరి కులస్తులకు జీవనోపాధి కల్పించినట్లు అవుతుందన్నారు. ఈ సందర్భంగా జిల్లాలోని మెదక్ మున్సిపాలిటీ పరిధిలో 2000, నర్సాపూర్, తూప్రాన్, రామాయంపేట మున్సిపాలిటీల పరిధలో 500 ల చొప్పున మట్టి వినాయకులను అందజేస్తున్నామని అన్నారు. అదేవిధంగా జిల్లాలోని అన్ని గ్రామ పంచాయితీల పరిధిలో 8,290, పర్యవరణ పరిరక్షణ ఆధ్వర్యంలో 1000 చొప్పున, వెరసీ జిల్లా వ్యాప్తంగా 12,970 మట్టివినాయకుల ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు ప్రతిమ సింగ్ వివరించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయ ఆవరణలో అధికారులకు, అనధికారులకు, ప్రజలకు మట్టి గణపతి ప్రతిమలను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతులు అభివృద్ధి శాఖ అధికారి బి. కేశురాం, జిల్లా పంచాయితీ అధికారి తరుణ్ కు మార్, సహాయ వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఎం. నాగ రాజు గౌడ్, పీసీబీ, ఏఈ అజయ్, బీసీ కార్యాలయ సిబ్బంది శ్రీనివాస్, లవన్, అంజయ్య, ఆరిఫ్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న చైర్‌పర్సన్ పిల్లోడి జయమ్మ

## సాదాసీదాగా పేట మున్సిపల్ సమావేశం

**సదాశివపేట, ఆగస్టు 29, ప్రభాతవార్త:** సదాశివపేట మున్సిపల్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సోమవారం ఉదయం 11గంటలకు చైర్‌పర్సన్ పిల్లోడి జయమ్మ అధ్యక్షతన మున్సిపల్ సాధారణ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎజెండాలో 21 అంశాములలో 19వ అంశము ఆటో రిపేర్ చేయుటకు అగు ఖర్చు 65వేలను చెల్లించేట గురించి పొందుపరిచిన అంశమును వాయిదా వేశారు. 6వ వార్డు కౌన్సిలర్ గుండు రవి తన వార్డుకు సంబంధించిన డెవలప్‌మెంట్ గత నాలుగు మాసాలు గడిచిన సంబంధిత కాంట్రాక్టర్ అగ్రిమెంట్ కాల వ్యవది ముగిసిన పనులను ప్రారంభించలేదని ఆదే అంశమును గత కౌన్సిల్‌లో చర్చించడం వలన అట్టి కాంట్రాక్టర్ వర్క్ ఆర్డర్ రద్దు చేసి సంబంధిత కాంట్రాక్టర్‌ను బ్లాక్ లిస్ట్‌లో పెట్టమనడం దానిక మిగితా కౌన్సిలర్లు మద్దతు తెలిపారు. అట్టి కాంట్రాక్టర్‌ను బ్లాక్ లిస్టులె పెట్టడం గురించి కమీషనర్‌కు వివరించారు.

## స్థానికులకే ఉద్యోగ అవకాశాలు కల్పించాలి

### -టిజెఎస్ కన్వీనర్ ఆశప్ప పాదయాత్ర



ర్యాలీ నిర్వహిస్తున్న ఆశప్ప మగుడంపల్లి దృశ్యం

**జహీరాబాద్, ఆగస్టు 29, ప్రభాతవార్త:** జహీరాబాద్ ప్రాంతంలోని పరిశ్రమలు, కొత్తగా ఏర్పడుతున్న పరిశ్రమల్లో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించి నిరుద్యోగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ జన సమితి కన్వీనర్ మొగుడంపల్లి ఆశప్ప డిమాండ్ చేశారు. సోమవారం మహేంద్రా పరిశ్రమ నుంచి జహీరాబాద్ పట్టణంలోని లేబర్ కార్యాలయం వరకు పాదయత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశప్ప మాట్లాడుతూ పరిశ్రమల ఏర్పాటు కోసం స్థానికుల భూమలు తీసుకుని ఎక్కడి వారికో ఉద్యోగాలు కల్పించడం ఏమిటని ప్రశ్నించారు. అవంతి రూప కంపెనీ ఉద్యోగులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. పాదయాత్రలో అవంతి భూఫా కంపెనీ కార్మికులు, రైతులు, యువకులు పాల్గొన్నారు.

## ఈటల రాజేందర్‌ను పరామర్శించిన వాల్దాస్ మల్లేష్‌గౌడ్

**నర్సాపూర్,ఆగస్టు 29, ప్రభాతవార్త:** హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌ను సోమవారం నాడు గౌడ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్, బిజెపి నాయకులు వాల్దాస్ మల్లేష్‌గౌడ్ పరామర్శించారు. కాగా ఇటీవల ఎమ్మెల్యే ఈటల రాజేందర్ తండ్రి మరణించడం జరిగింది. ఈమేరకు బిజెపి నాయకులు వాల్దాస్ మల్లేష్‌గౌడ్ ఆయనను పరామర్శించి ఆయన తండ్రి మరణం పట్ల తీవ్ర సంతాసం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఎమ్మెల్యే ఈటెల రాజెందర్ ను పరామర్శించిన వారిలో గౌడ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, బిజెపి నాయకులు వాల్దాస్ మల్లేష్‌గౌడ్ తో పాటు నర్సాపూర్ మండల ఉపాధ్యక్షులు రాజు, నాయకులు రాకేశ్‌గౌడ్, యాదగిరి లతో పాటు మాసాయిపేట బిజెపి మండల అధ్యక్షులు వేణుగోపాల్ ఉన్నారు.



ఎమ్మెల్యే రాజేందర్‌ను పరామర్శిస్తున్న దృశ్యం

# యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా

### జేబులు నింపుకుంటున్న దళారులు..చోద్యం చూస్తున్న అధికారులు



కొండాపూర్ గ్రామంలో అక్రమంగా ఉంచిన ఇసుక డంపులు

**చిన్నశంకరంపేట, ఆగస్టు 29, ప్రభాతవార్త :** తవ్వుకున్నోడికి తవ్వుకున్నంత మహదేవ అన్న విధంగా వాగుల్లో ఇష్టారాజ్యంగా ఇసుకను తవ్వేస్తూ ఇసుక అక్రమార్కులు చెలరెగిపోతున్నారు.చిన్నశంకరంపేట మండలం ఎస్.కొండాపూర్ అటవీ ప్రాంతం నుండి గత కొన్ని రోజులుగా అక్రమంగా ఇసుకను తరలిస్తూ దళారులు జేబులు నింపుకుంటున్నారు. అటవీ ప్రాంతం నుండి ఇసుకను తరలించి గ్రామంలోనే కాకుండా, పంట చేలలోను నిల్వ చేస్తున్నారు. ఆ వెంటనే ఇసుక అమ్మకాలు చేస్తున్నారు. ఇసుక దందాకు గ్రామం అడ్డాగా గ్రామం మారింది. ఇసుక కావాలంటే దళారులను ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొంది. అక్రమ రవాణాను అడ్డుకోవాల్సిన రెవెన్యూ,అటవీ,పోలీసు శాఖ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడంతో ఇసుక దందా జోరుగా సాగుతుంది. వాగుల్లో, చెరువుల దగ్గరలో నీరు ఖాళీ అయి ఇసుక పైకి తెలిందంటే చాలు, నిలువునా దోచుకొని సొమ్ము చేసుకునేందుకు అక్రమార్కులు సిద్దమైపోతున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు పోలీసుల అండదండలు ఉండటంతోనే అక్రమ ఇసుక రవాణా యధేచ్ఛగా సాగుతుందన్న ఆరోపణలున్నాయి. రాత్రి వేళల్లో ఇసుకను అక్రమంగా తరలిండంతో ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతుంది.ట్రాక్టర్ ఇసుక కావాలంటే 4వేల రుపాయల నుండి 5వేల రుపాయల పైచిలుకు చెల్లించాల్సిందే ఇప్పుడు. అక్రమ ఇసుక రవాణా చేసే వ్యక్తులపై అధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

గ్రామ శివారులో ఉన్న అటవీ ప్రాంతం నుండి అర్ధరాత్రి వేళ జెసిబి సహాయంతో ట్రాక్టర్ల ద్వారా ఇసుకను తరలించి గ్రామంలో డంపింగ్ చేసినప్పటికీ గ్రామాధికారులు పట్టించుకోకపోవడం విశేషం. ఇప్పటికైన అధికారులు నిద్ర మత్తు వీడి, అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

### చర్యలు తీసుకుంటాం : తహసీల్దార్

కొండాపూర్ గ్రామంలో అక్రమ ఇసుక దందా విషయమై తహసీల్దార్ రాజేశ్వ ర్‌రావుని వివరణ కోరగా ఆయన మాట్లాడుతూ వీఆర్‌వో వ్యవస్థ రద్దు కావడం, వీఆర్‌ఏలు సమ్మెలో ఉండటంతో గ్రామాలలో జరుగుతున్న ఇసుక దందా గురిం చి తమ దృష్టికి రాలేదని, ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి అక్రమంగా డంపింగ్ చేసిన ఇసుక కుప్పలను సీజ్ చేస్తాం. అర్ధరాత్రి వేళ అధికారులను పర్యవేక్షణకు పంపించి ఇసుక తరలిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం.

# ఎస్సీల సమస్యలు పరిష్కరించాలి

### పట్టణంలో మాలమహానాడు ర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తున్న మాలమహానాడు బాధ్యులు

**జహీరాబాద్, ఆగస్టు 29, ప్రభాతవార్త:** నియోజకవర్గంలోని ఎస్సీల సమస్యలు పరిష్కారం కాక ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా ఉన్నాయని మాలమహానాడు నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం తాలుకా మాలమహానాగు కన్వీనర్ దీపక్ ఆకాష్ పిలుపు మేరకు పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం నుంచి ఆర్డీఓ కార్యా లయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఓ రాధాబా యికి సమస్యలతో కూడిన వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా మాలమహానాడు జిల్లా అధ్యక్షులు జనార్ధన్ మాట్లాడుతూ జహీరాబాద్ నియోజకవర్గ శాసన సభ స్థానం ఎస్సీలకు రిజర్వు అయి 15 సంవత్సరాలు గడుస్తున్న వారు ఎదుర్కొంటున్న సమస్యలు మాత్రం ఎక్కడివి అక్కడే ఉన్నాయని వాపోయారు. జహీరాబాద్‌లో బౌద్ధవిహా ర్‌కు స్థలం కేటాయించాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ భవనాన్ని త్వరగా పూర్తిచేయాలని సూచించారు. సమావేశంలో సమతా సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షులు బాలరాజ్, మాలమహానాడు జిల్లా ఉపాధ్యక్షులు మల్లేశం, నాయకులు పుండరీకం, రాజు, జై భీమ్ పాండు, గౌతమ్, బసవరాజు, రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



చిన్నశంకరంపేటలో మెదక్-చేగుంట రహదారిపై నిరసన చేపడుతున్న భజరంగ్‌దళ్ నాయకులు

## రాజాసింగ్ అరెస్ట్ అక్రమం

**చిన్నశంకరంపేట, ఆగస్టు 29, ప్రభాతవార్త:** గోషామహల్ బిజెపి ఎమ్మెల్యే రాజాసింగ్‌పై పిడి యాక్ట్ పెట్టి అరెస్ట్ చేయడం అక్రమమని భజరంగ్‌దళ్ నాయకుడు నవీన్‌గౌడ్ అన్నారు. రాజాసింగ్ అరెస్ట్‌కు నిరసనగా సోమవారం చిన్నశంకరంపేటలోని బస్టాండ్ చౌరస్తా మెదక్-చేగుంట ప్రధాన రహదారిపై భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జిలు ధరించి నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం నవీన్‌గౌడ్ మాట్లాడుతూ రాజాసింగ్‌పై రాష్ట్ర ప్రభుత్వం ఉద్దేశపూరకంగానే కేసులను బనాయించిందని ఆరోపించారు. అతనిపై పీడీ యాక్టు కింద కేసులు పెట్టడం దారుణం అన్నారు. రాజశేఖరశర్మ మాట్లాడుతూ రాజాసింగ్‌ను అరెస్ట్ చేయడం సరికాదన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్, నాయ కులు యాదగిరి, నరేందర్‌రెడ్డి, దశరథం, అశోక్, సయ్యద్, ఎల్లం, మధు, మహేందర్, నర్సింహులు, సిద్దిరాములు, దేశపతి రాజశేఖరశర్మ పాల్గొన్నారు.

## కరాటే క్రీడాకారులను అభినందించిన గ్రాండ్ మాస్టర్



క్రీడాకారులను అభినందిస్తున్న ప్రపంచ కరాటే గ్రాండ్ మాస్టర్ పైనకోసి

**మెదక్ మున్సిపాలిటీ, ఆగస్టు 29 ప్రభాతవార్త:** హైదరాబాద్ కోటిలోని షాలిమార్ ఫంక్షన్ హాల్‌లో ఆగస్టు 28, 29వ తేదీలలో నిర్వహించిన షోటోకాన్ జాతీయస్థాయి ట్రైనింగ్, ఛాంపియన్‌షిప్‌లో మెదక్ విద్యార్థులు ఎంతో ప్రతిభ కనబరిచినందుకు జపాన్‌కు చెందిన ప్రపంచ కరాటే గ్రాండ్ మాస్టర్ కెవిన్ పైనకోసి మెదక్ కరాటే క్రీడాకారులను అభినందించి వారికి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ ఛాంపియన్‌షిప్‌లో ప్రతిభ కనబరిచి బ్లాక్ బెల్ట్ ఛాపింయన్‌షిప్ సాధించిన విద్యార్థులు అఖిల, నిఖిల్, ప్రణయ్, కార్తీక్‌లను గ్రాండ్ మాస్టర్ అభినందించారు. వీరు నాలుగు సంవత్సరాలుగా మెదక్‌కు చెందిన సీనియర్ కరాటే మాస్టర్ నగేష్ వద్ద శిక్షణ పొందుతున్నారు. శిక్షణా తరగతులు, పోటీలకు కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు, కేరళ, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ విద్యార్థులు 500 మంది పాల్గొన్నారు. ప్రపంచ గ్రాండ్ మాస్టర్ హైదరాబాద్‌కు రావడం ఇదే మొదటిసారి.

## హిందూ వ్యతిరేక శక్తులను అరికట్టండి



ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలుచేస్తున్న ఆయా సంఘాల నేతలు

**పాపన్నపేట, ఆగస్టు 29, ప్రభాతవార్త:** హిందూ వ్యతిరేక శక్తులను అరికట్టడంతో ప్రభుత్వం విఫలమయిందని భజరంగ్‌దళ్ మండల అధ్యక్షుడు కృష్ణ ఆందోళన వ్యక్తం చేశారు. విశ్వహిందూ పరిషత్, భజరంగ్‌దళ్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు సోమవారం పాపన్నపేటలోని నేతాజీ సుభాష్ చంద్రబోస్ చౌరస్తాలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ధర్నా, రాస్తారోకోలు నిర్వహించారు. గణపతి నవరాత్రుల ముందు హిందూ ద్రోహి మునావర్ షోకు అనుమతి ఇవ్వడం ఏమిటని వారు ప్రశ్నించారు. భాగ్యనగరంలో చిచ్చుపెట్టిన మంత్రి కెటిఆర్ వెంటనే పదవి నుంచి భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. అటుగా వెళ్లే వాహనాలు ఎక్కడివి అక్కడే ఆగిపోవడంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ఆయా సంఘాల నాయకులను అరెస్టు చేసి పోలీసు ఠాణాకు తరలించి సొంత పూచికత్తుపై విడుదల చేశారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు సంగవేశ్వర్, నాయకులు మాధవ్, రాజు, ప్రవీణ్, గోపి, నాగరాజ్, రమేష్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ర్యాలీ

**మెదక్ అర్బన్, ఆగస్టు29 ప్రభాతవార్త:** విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో సోమవారం ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య కారణం రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న హిందూ వ్యతిరేక చర్యలు, దాడులు, రాష్ట్రంలో శాంతి భద్రతలను కాపాడాల్సిన ముఖ్యమంత్రి చొరవతోనే శాంత్రి భద్రతలకు భంగం కలుగుతుంది. ఈ సందర్భంగా అమానుషంగా భజరంగ్ దళ్, బీజేపీ, హిందూ నాయకులపై కేసులు పెట్టడాన్ని వ్యతిరేకిస్తూ రాందాస్ చౌరస్తాలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, భజరంగ్ దళ్, విశ్వ హిందూ పరిషత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు ఆపన్న హస్తం సిఎంఆర్ఎఫ్ : మాజీ జెడ్పీటీసీ

**కొల్చారం, ఆగస్టు 29 ప్రభాతవార్త:** పేదలకు సీఎంఆర్ఎస్ ఆపన్న హస్తం అని ఉమ్మడి జిల్లా మాజీ జెడ్పీటీసీ యాబన్నగారి కరుణ మల్లారెడ్డి అన్నారు. సోమవారం పైతర గ్రామానికి చెందిన కుమ్మరి భారతమ్మకు రూ.60 వేలు సీఎంఆర్ఎఫ్ చెక్కును ఆమె స్వగృహంలో అందజేశారు. ఈ సందర్భంగా కరుణ మల్లారెడ్డి మాట్లాడుతూ చెక్కు మంజూరుకు కృషి చేసిన నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్స పొంది ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేదలను సీఎంఆర్ఎఫ్ ఆదుకుంటుందన్నారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుందన్నారు. కార్యక్రమం లో ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ యాబన్నగారి మల్లారెడ్డి, టీఆర్ఎస్ యువ నాయకులు రవితేజారెడ్డి, జోగిరెడ్డి, సంజీవ్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## క్రీడలతో మానసికోల్లాసం

**కొల్చారం, ఆగస్టు 29 ప్రభాతవార్త:** క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక ధృడత్వానికి ఎంతో మేలు చేస్తాయని రంగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు శ్రీధర్‌రెడ్డి అన్నారు. సోమవారం కొల్చారం మండలం రంగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు జాతీయ క్రీడా దినోత్సవం, ధ్యాన్‌చందర్ జయంతిని పురస్కరించుకొని 2కే రన్నింగ్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఖాజా అలీ, నాయకులు రాజాగౌడ్‌లు జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, నాయకులు మహంకాళి, సంతోష్‌కుమార్, బచ్చన్నగారి సత్యాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



రన్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

# పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే

**మెదక్ అర్బన్, ఆగస్టు 29 ప్రభాతవార్త:**

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం మెదక్ పట్టణంలోని ద్వారక ఫంక్షన్ హాల్‌లో కొత్తగా మంజూరైన 1247 ఆసరా పెన్షన్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా సిఎం కేసీఆర్ పెన్షన్ల పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు. వృద్ధులతోపాటు వికలాంగులకు, ఒంటరి మహిళలకు, బీడీ, గీత, చేనేత కార్మికులకు, ఎయిడ్స్, బోధకాల వ్యాధిగ్రస్తులకు పెన్షన్ ఇస్తున్నట్లు ఆమె తెలిపారు. ఎక్కువ మందికి ఆసరా పెన్షన్ లబ్ధిచేకూర్చాలనే ఉద్దేశంతో పెన్షన్ వయస్సు 57 సంవత్సరాలకు కుదించినట్టు తెలిపారు. దీనివల్ల మెదక్ జిల్లాలో కొత్తగా 21 వేల మందికి పెన్షన్లు మంజూరయ్యాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, వైస్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బట్టి జగపతి, మున్సిపల్ కమీషనర్ శ్రీహరి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

**విద్యార్థినిలకు స్కూల్ యూనిఫామ్‌ల పంపిణీ...**

మెదక్ పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థినిలకు స్కూల్ యూనిఫామ్‌లను ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి పంపిణీ చేశారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసి, స్వయంగా విద్యార్థినిలతో కలిసి భోజనం చేశారు.

**ప్రతి ఇంటికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు**

**హవేళిఘనపూర్, ఆగస్టు 29 ప్రభాతవార్త:**

కష్టాలు, బాధలు ఉన్నచోటే సిఎం కేసీఆర్ పథకాలను అమలు చేస్తున్నారని మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం హవేళిఘనపూర్‌లోని శ్రీనివాస గార్డెన్స్‌లో నూతనంగా మంజూరైన ఆసరా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం ఎమ్మెల్యే లబ్ధిదారులకు నూతన పెన్షన్ మంజూరు పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ లావణ్యరెడ్డి, ఎంపీపీ శేరి నారాయణరెడ్డి, వైస్ ఎంపీపీ రాధాకిషన్‌యాదవ్, తెరాస మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, ఆత్మకమిటీ చైర్మన్ అంజాగౌడ్, ఎంపీడీవో శ్రీరామ్, ఇంచార్జి తహశీల్దార్ నవీన్, సర్పంచులు సవిత, దేవాగౌడ్, శ్రీహరి, సరిత, సాయాగౌడ్, రేణుక రమేష్, యామిరెడ్డి, మహిపాల్‌రెడ్డి, ఎంపీటీసీలు రాజయ్య, మంగ్యా నాయ్, జోత్యి సిద్ధిరాం రెడ్డి, డైరెక్టర్ సాప సాయిలు, నాయకులు మేకల సాయిలు, రామ చంద్రారెడ్డి, జిల్లా నాయకులు సతీష్‌రావు, పంచాయితీ కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు, మండల తెరాస నాయకులు తదితరులు పాల్గొన్నారు.



హవేళిఘనపూర్‌లో పెన్షన్ మంజూరు పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే

# హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి సహకరిస్తా

### మంత్రి హరీష్‌రావు

**హుస్నాబాద్, ఆగస్టు 29, ప్రభాతవార్త**

హుస్నాబాద్ నియోజకవర్గంలో పెండింగ్‌లోఉన్న అభివృద్ధి పనుల నిధులకు సోమవారం ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్ సిద్దిపేటలోని మంత్రి హరీష్‌రావును క్యాంపు కార్యాలయంలో కలిసి విషయం తెలపగా స్పందించిన మంత్రి వెంటనే హుస్నాబాద్‌లోని ఎల్లమ్మ చెరువు కట్ట సుందరీకరణకు రూ 2కోట్లు, షాదీఖానా నిర్మాణం కోసం ఒక కోటి రూపాయలతో పాటు మార్కెట్ కవర్ షెడ్, కూరగాయల మార్కెట్ సముదాయాల నిర్మాణాల పనులతో పాటు నీటి ప్రాజెక్టులనిర్మాణ పనులకు నిధులను మంజూరు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హుస్నాబాద్ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని, నియోజకవర్గ అభివృద్ధికి ఎప్పటికప్పుడు తన సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా నిధులు మంజూరు చేసిన మంత్రికి ఎమ్మెల్యే సతీష్‌కుమార్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీష్‌రావుల సహకారంతో హుస్నాబాద్ నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని ధీమా వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న, వైస్ చైర్మన్ అయిలేని అనితశ్రీనివాస్‌రెడ్డి, నేషనల్ కోఆపరేటివ్ డైరెక్టర్ దండుగుల రాజ్యలక్ష్మి, కోహెడ ప్యాక్స్ చైర్మన్ పెర్యాల దేవేందర్‌రావు, టిఆర్ఎస్ పార్టీ హుస్నాబాద్ మండల అధ్యక్షుడు వంగ వెంకటరామిరెడ్డితో పాటు తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావుతో మాట్లాడుతున్న హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్‌కుమార్



వర్షంలో వంట చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు

## ప్రభుత్వ పాఠశాలలో వంట గది లేక ఇబ్బందులు

**-వర్షాకాలంలో మధ్యాహ్న భోజన కార్మికులకు తప్పని తిప్పలు**

**-రేకుల షెడ్డులో మధ్యాహ్న భోజన వంటలు**

**రాయపోల్, ఆగస్టు 29 ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలలో వంట గదులు లేక మధ్యాహ్న భోజన కార్మికులు అనేక అవస్థలు పడుతున్నారు. ప్రభుత్వం విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించాలనే ఆరాటం తప్ప కనీస సదుపాయాల కల్పనలో పాలకులు పూర్తిగా వైఫల్యం చెందారు. వంట గదుల సదుపాయం లేక ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం వడ్డించే కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాయపోల్ మండల వ్యాప్తంగా సోమవారం కురిసిన భారీ వర్షానికి కొత్తపల్లి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో వేసిన రేకులషెడ్డులో మధ్యాహ్నం వంట చేయడానికి వర్షంలో తడుస్తూ కార్మికులు నానా అవస్థలు పడ్డారు. అంతేకాకుండా పెరిగిన నిత్యావసర సరుకుల ధరలకు అనుగుణంగా బిల్లులు చెల్లించకుండా పాత ధరలకే బిల్లులు చేయడంతో అప్పుల పాలవుతున్నామని కార్మికులు వాపోతున్నారు. అధికారులకు, ప్రజా ప్రతినిధులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడంలేదని ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు, ఇప్పటికైనా అధికారులు స్పందించి వంట గదుల నిర్మాణానికి ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరుతున్నారు.

## విఆర్ఏల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి

**పెద్దేముల్, ఆగస్టు 29 ప్రభాతవార్త :** విఆర్ఏల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరిం చాలని ఆ సంఘం మండల అధ్యక్షులు రమేష్ డిమాండ్ చేశారు. పెద్దేముల్ మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ముం దు విఆర్ఏలు చేపట్టిన నిరవధిక సమ్మె సోమవారంతో 36వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ అర్హత కలిగిన విఆర్ఏలకు ప్రమోషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి అసెంబ్లి సాక్షిగా విఆర్ఏలకు ఇచ్చిన హామీలను వెం టనే అమలు పరచాలని డిమాండ్ చేశారు. విఆర్ఏల పేస్కేలు విధానాన్ని అమలు చేసి విఆర్ఏల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల విఆర్ఏల సంఘం ఉపాధ్యాక్షుడు వెంకటయ్య, కార్యదర్శి శ్రీనివాస్, జిల్లా కో కన్వీ నర్ జనార్ధన్, విఆర్ఏలు సమీర్, నరేష్, శ్రీనివాస్, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## రైల్వేస్టేషన్‌లో ఎలివేటరు ఏర్పాటు చేయాలి

**తాండూరు, ఆగస్టు 29, ప్రభాతవార్త: :**

తాండూరు రైల్వే స్టేషన్‌లో ప్రయాణికులకు సౌకర్యవంతంగా ఎలి వేటర్‌ను ఏర్పాటు చేయాలి సామాజిక వేత్త రాజ్‌గోపాల్ సార్డా అన్నారు. సోమవారం ఓ ప్రకటనలో గతంలో 2018లో తాండూరు రైల్వే స్టేషన్‌లో ప్రయాణికుల కోసం ఎలివేటరు ఏర్పాటు చేయాలని సిటిజన్ వేల్ఫేర్ సొసైటీ ద్వార సంబంధిత అధికారు లకు వినతిపత్రం అందించడం జరిగిందని ఆయన గుర్తుచేశారు. ముఖ్య రవాణ అధికారి, రైల్ నిలయము సికింద్రాబాద్, తాండూరు స్టేషన్ మేనేజర్‌లకు రెండుసార్లు వినతిపత్రం అంజేయడం జరిగిందని తెలిపారు. వృద్దులు, వికలాంగులు తదితరులు పుట్ ఓవర్ బ్రిడ్జి ఎక్కలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వెం టనే అధికారులు స్పందించి ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా ఎలివేటర్‌ను ఏర్పాటు చేయాలని రాజ్‌గోపాల్ సార్డా కోరారు.

## యువతకు క్రీడా పరికరాల పంపిణీ

**ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు 29, ప్రభాతవార్త:**

మండలంలోని అంకుశాపూర్ గ్రామ యువతకు వైయస్ రెడ్డి ట్రస్ట్ తరపున ఎంపీపీ వై.సుదర్శన్‌రెడ్డి సోమవారం క్రీడాపరికరాలు పంపిణీ చేశారు. ఎంపీపీ నివాసంలో యువతకు వాలీబాల్ క్రీడా పరికరాలు పంపిణీ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి క్రీడల పట్ల మక్కువ చూపాలని అన్నారు. గేలుపోటములతో నిమిత్తం లేకుండా క్రీడల్లో రాణించేందుకు యువత సాధన చేయాలని అన్నారు. క్రీడా పరికరాల పంపిణీ కార్యక్రమంలో ఎంపీపీతో పాటు బీజేపీ నాయకులు మెదబోయిన రాజు ముదిరాజ్, పిట్టల రాజు ముదిరాజ్, శంకర్, ఎం.గణేశ్, సోమని ఉపేందర్, చిలక గణేశ్ పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ క్రీడాదినోత్సవ సంబరాలు

**కొత్తూర్, ఆగస్టు 29, ప్రభాతవార్త :**

కొత్తూర్ పురపాలిక కేంద్రంలో మార్షల్ ఆర్ట్స్, కుంపు, కరాటే మాస్టర్ హాజీ ఆధ ర్యంలో జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్‌పర్సన్ లావణ్యదేవేందర్ యాదవ్ పాల్గొని చిన్నారులతో కలిసి కేక్‌కట్ చేశారు. అనంతరం చిన్నారుల మార్షల్ ఆర్ట్స్ విన్యాసాలు ప్రతిభను తిలకించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... క్రీడాకారులకు జాతీయ క్రీడాదినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. చిన్నారులు విద్యతో పాటు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. చిన్నపిల్లలు ఆటలు ఆడడం వల్ల ఇతరుల స్నేహితుల వల్ల ఆనందోత్సహంతో జ్ఞాపకశక్తి పెరుగుదలకు తోడ్పాదుతుందన్నారు. అదేవిధంగా చిన్నతనం నుండే మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవడం వల్ల శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసంతో వివిధ రోగాల బారినపడకుండా యాక్టివ్‌గా ఉండటానికి సాధ్యపడుతుందన్నారు. ప్రతి తల్లిదండ్రులు తమ తమ పిల్లలకు కావాల్సిన వసతులను కల్పిం చి అన్ని రంగాల్లో ఎదిగేలా పిల్లలకు సహకరించాలన్నారు.

# 57 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికి ఆసరా పెన్షన్లు మంజూరు

### నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

**వెల్దుర్తి, ఆగస్టు 29 ప్రభాతవార్త:**

దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో సిఎం కేసీఆర్ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి అన్నారు. సోమవారం మాసాయిపేటలో 133 మంది, రామాంతాపూర్‌లో 24 మంది లబ్ధిదారులకు ఆసరా పెన్షన్ల మంజూరు పత్రాలను, గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వృద్ధులకు, వితంతువులకు రూ. 2016, వికలాంగులకు రూ.3016 పెన్షన్ అందజేస్తున్నాన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలో భాగంగా 57 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికీ ఆసరా పెన్షన్లను మంజూరు చేయడం జరిగిందన్నారు. అలాగే కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, దళితబంధు పథకాలతోపాటు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. రామాంతాపూర్‌లో గుడిసె నివాసం ఉంటున్న ప్రతిఒక్కరికీ డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇస్తామని హామీ ఇచ్చారు. అలాగే మాసాయిపేటలో వంద ఇండ్లు ఇస్తామని హామీ ఇచ్చారు. మాసాయిపేట అభివృద్ధి కోసం త్వరలో రూ. 50 లక్షలు మంజూరు చేస్తానన్నారు. కొత్త మండలంగా ఏర్పడ్డ మాసాయిపేటలో తహశీల్దార్ కార్యాలయం, పోలీస్ స్టేషన్, జూనియర్ కళాశాల, ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు కావాలని సర్పంచి మధుసూదన్‌రెడ్డి ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే త్వరలోనే ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, ఎంపీపీ స్వరూప నరేందర్‌రెడ్డి, జెడ్పీటీసీ రమేష్‌గౌడ్, సర్పంచులు ప్రణీత వేణుగోపాల్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, లక్ష్మి, విఠల్, గోపి, ఎంపీటీసీలు సోని శ్రీనివాస్, నవనీత శ్రీనివాస్, ఎంపీడీవో జగదీశ్వరచారి, తహశీల్దార్ మాలతి, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు పెన్షన్ మంజూరు పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి



మట్టి గణపతులను పంపిణీ చేస్తున్న మురళీయాదవ్ తదితరులు

## మట్టి గణపతులనే పూజించండి

**మున్సిపల్ చైర్మన్ మురళీయాదవ్**

**నర్సాపూర్, ఆగస్టు 29, ప్రభాతవార్త:** వినాయక చవితి పండగ సందర్భంగా మట్టి గణపతి విగ్రహాలను పూజించాలని మున్సిపల్ చైర్మన్ మురళీయాదవ్ అన్నారు. సోమవారం మున్సిపల్ కార్యాలయం వద్ద మట్టి గణపతుల విగ్రహాలను ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మట్టి గణపతుల విగ్రహాలను ఏర్పాటు చేసుకున్నట్లయితే పర్యావరణం పరిరక్షించబడుతుందన్నారు. ఈ మేరకు ప్రతి ఒక్కరు మట్టి గణపతుల విగ్రహాలను పెట్టి పూజించాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ చాముండేశ్వరి, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పంబళ్ల బిక్షపతి, నాయకులు కుమ్మరి నాగేష్, శ్రీనివాస్, ఆంజనేయులుగౌడ్, మున్సిపల్ మేనేజర్ మధుసూదన్, సిబ్బంది నర్సింహులు, సల్ల మురళీ పాల్గొన్నారు.

## ఉత్తమ సర్పంచ్ శివకుమార్‌కు సన్మానం



గుండె శివకుమార్‌ను సన్మానిస్తున్న ముదిరాజ్ సంఘం సభ్యులు

**నర్సాపూర్, ఆగస్టు 29, ప్రభాతవార్త:** మండల పరిధిలోని పెద్దచింతకుంట గ్రామ సర్పంచ్ గుండె శివకుమార్ ముదిరాజ్‌కు ఉత్తమ సర్పంచ్‌గా, ఉత్తమ గ్రామ పంచాయతీగా జిల్లా స్థాయిలో ఉత్తమ అవార్డు లభించింది. సోమవారం ముదిరాజ్ సంఘం నర్సాపూర్ తాలూకా అధ్యక్షుడు మన్నె దిగంబర్ ఆధ్వర్యంలో గ్రామ ముదిరాజ్ సంఘం సభ్యులు మాట్లాడుతూ, పెద్దచింతకుంట గ్రామ సర్పంచ్ గుండె శివకుమార్ ముదిరాజ్‌కు ఉత్తమ సర్పంచ్‌గా, ఉత్తమ గ్రామ పంచాయతీగా అవార్డు దక్కడం సంతోషకరమన్నారు. ఈ సందర్భంగా గుండె శివకుమార్‌ను శాలూవాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం గ్రామ అధ్యక్షుడు దూదే నర్సింహులు, గ్రామ ముదిరాజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## తడ్కల్ బంద్ సంపూర్ణం



తడ్కల్‌లో స్వచ్ఛందంగా బంద్ పాటించిన వ్యాపారస్తులు

**కంగ్టి, ఆగష్టు 29, ప్రభాతవార్త:** మండల పరిధిలోని తడ్కల్ గ్రామాన్ని నూతన మండలంగా ఏర్పాటుచేయాలని నూతన మండల సాధన సమితి సోమవారం నాడు సంపూర్ణంగా తడ్కల్ బంద్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పండరి నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వం తడ్కల్ గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటుచేయాలని, మండలానికి కావాల్సిన అర్హతలు అన్ని ఉన్నాయని, ఇక్కడి ప్రజల మేరకు నూతన మండలంగా తడ్కల్‌ను ఏర్పాటు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నూతన మండల సాధన సమితి సభ్యులు సూబాన్‌రావు పాటిల్, బాబుసాబ్, ఉదయ్ పాటిల్, నర్సింలు, మనోహర్, రామప్ప, గోవర్ధన్ పటేల్, మాజీ ఎంపీటీసీ బాలప్ప, పెద్ద మల్లారెడ్డి, జలిల్ రస్తుం, రాములు, పోతుల సంజు తదితరులు పాల్గొన్నారు.

## ఆసరా పింఛన్ల పంపిణీ చేసిన ఎమ్మెల్యే



దళితబంధు పథకాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

**గుమ్మడిదల, ఆగస్టు 29, ప్రభాతవార్త:** గుమ్మడిదల మండం దోమడుగు గ్రామ పరిధిలోని సిఎస్ఆర్ నిధులతో సిసి రోడ్ల పనులకు పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ప్రజా ప్రతినిధులతో కలిసి సోమవారం శంకుస్థాపన చేశారు. అనంతరం దళతబంధు పథకం ద్వారా అర్హులైన 33 మంది లబ్ధిదారులకు డెయిరీ ఫామ్‌కు 46 బర్రెలు 16 ట్రాలీ ఆటోలు మహీంద్రా ట్రాక్టర్స్ 6 దోజర్ ట్రాక్టర్ 1, ముగ్గురు రైతులకు కూరగాయ పందిళ్లను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం గుమ్మడిదలలో ఛత్రపతి శివాజీ విగ్రహానికి భూమి పూజ చేసి చంద్రారెడ్డి ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో ఎంపీపీ సద్ది ప్రవీణ విజయభాస్కర్‌రెడ్డి అధ్యక్షతన ఆసరాపింఛన్లు పంపిణీ చేశారు. గుమ్మడిదలలో 215, అనంతరంలో 5, అన్నారంలో 53, బొంతపల్లిలో 117, దోమడుగులో 71, కానుకుంటలో 99, నల్లవల్లిలో 49, కొత్తపల్లిలో 28, మంబాపూర్‌లో 9, నాగిరెడ్డిగూడెంలో 9, రాంరెడ్డి బాయ్‌లో 1, వీరారెడ్డిపల్లిలో 15, వీరన్నగూడెంలో 14 తదితర లబ్ధిదారు లకు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ఆసరా పెన్షన్ పత్రాలను అందజేశారు.

**కళ్యాణలక్ష్మి, షాదీముబాకర్ చెక్కుల పంపిణీ...**

గుమ్మడిదల మండలంలోని వివిధ గ్రామాల లబ్దిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబాకర్ చెక్కులను ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి చేతుల మీదుగ సోమవారం మండల ప్రజా ప్రతినిధులు కలిసి అందజేశారు. అన్నారంలో 7, బొంతపల్లిలో 5, దోమడుగులో 2, కానుకుంటలో 3, మంబాపూర్‌లో 2, నల్లవల్లిలో 2, గుమ్మడిదలలో 2, మొత్తం కలిసి 23 మంది లబ్దిదారులకు చెక్కులను పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటీసీ కుమార్ గౌడ్, నల్లవెల్లి ఎంపీటీసీ కొత్తపల్లి ప్రభాకర్‌రెడ్డి, సర్పంచ్‌లు చిమ్ముల నరసింహారెడ్డి, అభిశెట్టి రాజశేఖర్, తిరుమల వాసు, కంచర్ల శ్రీనివాస్, దోమడుగు శంకర్, బానోవత్ ఆంజనేయులు, గడ్డం హనుమంత్‌రెడ్డి, చిమ్ముల దీపానరేందర్‌రెడ్డి, బొంతపల్లి ఉప సర్పంచ్ సంజీవరెడ్డి, విజయ్‌కుమార్, మొగులయ్య, స్వరూప, లక్ష్మణ్, మల్లేష్, సందీప్ గౌడ్ఫ, టీఆర్ఎస్ పారీర్ట కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా సుశీల్‌కుమార్‌గౌడ్

**వికారాబాద్, ఆగస్టు 29, ప్రభాతవార్త**

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా ఎస్.సుశీల్‌కుమార్(రాజు)గౌడ్ సోమవారం బాద్యతలు స్వీకరించారు. గతంలో చైర్మన్‌గా నామినేట్ చేయబడిన మురళికృష్ణ గౌడ్ పదవీ కాలం ముగియడంతో టీఆర్ఎస్ ప్రభుత్వం సుశీల్‌కుమార్‌గౌడ్‌ను చైర్మన్‌గా నియమించింది. ఈ సందర్భంగా సుశీల్ కుమార్‌గౌడ్ మాట్లాడుతూ, జిల్లాలోని గ్రంథాలయాల అభివృద్ధికి శాయశక్తుల కృషి చేస్తానని అన్నారు. గ్రంథాలయాలను పోటీ పరీక్షల అభ్యర్థులు సద్వినియోగం చేసుకుని ఉన్నత ఉద్యోగాలు సాధించాలని సూచించారు. గ్రంథాలయాలకు సంబంధించి ఏదైన సమస్య ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని తెలిపారు. తనకు ఈ పదవి కట్టబెట్టిన సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, సబితాఇంద్రారెడ్డి, జిల్లాలోని ఎమ్మెల్యేలకు కృ తజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి, ఉన్నారు.

## బైక్‌ను ఢీకొన్న గుర్తు తెలియని వాహనం

### వ్యక్తి దుర్మరణం

**చౌటకూరు, ఆగస్టు 29, ప్రభాతవార్త:** ద్విచక్ర వాహనాన్ని గుర్తు తెలియని వాహనం ఢీకొట్టిన సంఘటనలో ఓ వ్యక్తి అక్కడికి అక్కడే మృతి చెందిన సంఘటన మండల కేంద్రమైన చౌటకూరు సమీపంలోని నాందేడ్ అకోలా రహదారిపై సోమవారం చోటు చేసుకుంది. ఎస్‌ఐ గణేశ్ కథనం ప్రకారం ఇందుకు సంబంధించి పూర్తి వివారలు ఇలా ఉన్నాయి. జిల్లా కేంద్రమైన సంగారెడ్డి మండలంలోని దాసుగడ్డ తండాకు చెందిన విజయ్ తన స్నేహితుడితో కలిసి ద్విచక్ర వాహనం (టిఎస్ ఇజే 0344)పై సంగారెడ్డి నుంచి జోగిపేటకు వెళుతున్న క్రమంలో చౌటకూరు గ్రామ శివారులో గుర్తు తెలియని వాహనం ఢీకొట్టి వెళ్లిపోయిందన్నారు. ప్రమాదంలో విజయ్‌పై నుంచి వాహనం వెళ్లడంతో విజయ్ శరీరా భాగాలు నుజ్జునుజ్జుగా మారి రోడ్డుపై పడిపోయాయన్నారు. విషయం తెలుసుకున్న చౌటకూరు ఎస్‌ఐ గణేశ్ తన సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ గణేశ్ వివరించారు.

## ప్రారంభమైన పిఆర్‌టియు సభ్యత్వాలు



సభ్యత్వాలు అందజేస్తున్న పిఆర్‌టియు మండల బాధ్యుల దృశ్యం

**జహీరాబాద్ (మొగుడంపల్లి), ఆగస్టు 29, ప్రభాతవార్త:** నియోజకవర్గంలోని మొగుడంపల్లి మండలంలోని ఆయా పాఠశాలల్లో సోమవారం ఉపాధ్యాయులకు పిఆర్‌టియు సభ్యత్వాలు అందచేశారు. పిఆర్‌టియు మండల అధ్యక్షులు చంద్రు రాథోడ్, ప్రధాన కార్యదర్శి చిట్టి బాబులు మాట్లాతుతూ పిఆర్‌టియు సంఘం ఉపాధ్యాయులకు అందించిన, అందించనున్న సేవలను వివరించారు. కార్యక్రమంలో పిఆర్‌టియు టిఎస్ జహీరాబాద్ మండల అధ్యక్షులు తులసీరామ్ రాథోడ్, ప్రధాన కార్యదర్శి శ్రీశైలం, రాయికోడ్ మండల అధ్యక్షులు విఠల్, జిల్లా ఉపాధ్యక్షులు బి జైపాల్‌రెడ్డి, నాయకులు ధల్‌సింగ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గణేశుడి ఆదాయం రూ.15లక్షలా 36 వేలు

**పటాన్‌చెరువు, ఆగస్టు 29, ప్రభాతవార్త:** మండలంలోని రుద్రారం గ్రామ శివారులో స్వయంభూవుగా వెలిసి నిత్య పూజలందుకుంటున్న తొలిపూజలు అందుకునే పార్వతీ తనయుడు బొజ్జగణపయ్య ఆలయ హుండీని సోమవారం లెక్కించారు. ఆలయానికి వచ్చి ఏకదంతుడిని దర్శించుకున్న భక్తులు తమ మొక్కుబడిలో భాగంగా నగదును సమరించుకోవడం ఆనవాయితీగా వస్తోంది. 85 రోజులలో భక్తులు వక్రతుండుడికి 15లక్షల 36వేల 253 రూపాయల నగదును, అన్నదానం హుండీలో 29వేల 85 రూపాయలను భక్తులు సమర్పించుకున్నారని ఆలయ కమిటి చైర్మన్ కానాపురం నర్సింహారెడ్డి, ఇఒ మోహన్‌రెడ్డిలు తెలిపారు. హుండీ లెక్కింపు ఉమ్మడి మెదక్ జిల్లా దేవాదాయ శాఖ సూపరిండెంట్ శివరాజ్ సమక్షంలో నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది మల్లికార్జున్, సుధాకర్, ఆంజనేయులు, అర్చకులు సంతోష్ జ్యోషి, చంద్రశేఖర్‌స్వామి, జగదీశ్, అజయ్ శర్మ, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**అల్లాదుర్గం, ఆగస్టు 29, ప్రభాతవార్త:** అల్లాదుర్గం మండల పరిధిలోని బహిరన్ దిబ్బలో గ్రామంలో సోమవారం నాడు వివిధ కారణాలతో ఆసుపత్రిలో చికిత్స పొందిన లబ్ధిదారులకు అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఆదేశానుసారం సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను మండల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పల్లెగడ్డ నర్సింలు చేతుల మీదుగా అందజేయడం జరిగింది. గ్రామ ఉప సర్పంచ్ నర్సప్ప, వార్డు సభ్యులు బస్వరాజ్, యాదయ్య, దనుంజేయ, బాలయ్య, నిర్జప్ల బక్కయ్య తదితరులు పాల్గొన్నారు.

## సదాశివపేట పట్టణ బంద్ విజయవంతం



స్వచ్ఛందంగా మూసి ఉంచిన దుకాణాల దృశ్యం

**సదాశివపేట, ఆగస్టు 29, ప్రభాతవార్త:** గోషామహాల్ బిజెపి శాసనసభ్యులు రాజాసింగ్ అరెస్టుకు నిరసనగా సోమవారం సదాశివపేట పట్టణం బంద్ విజయవంతమైంది. ఎమ్మెల్యే రాజాసింగ్ అరెస్టుకు నిరసనగా హిందూవాహిని, శ్రీరామ యువసేన నాయకులు హిందువుల అధ్వర్యంలో పట్టణం బంద్ పూర్తిగా విజయవంతమైంది. స్వచ్ఛందంగా అన్ని వ్యాపార సముదాయాల వ్యాపారులు ముందుకు వచ్చి తమ దుకాణాలను స్వచ్ఛందంగా మూసివేసి బంద్‌కు సహకరించారు. రాజాసింగ్‌పై పోలీసులు అక్రమంగా పీడీ చట్టం క్రింద కేసు నమోదు చేసి జైలుకు పంపడంపై నిరసన వ్యక్తం చేస్తూ వ్యాపారులు, ప్రజలు బంద్‌కు సహకరించారు. బంద్ నేపథ్యంలో పోలీసులు ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరుగకుండా బందో బస్తు ఏర్పాట్లు చేశారు.

## హనుమాన్ మందిరం నిర్మాణానికి రూ.లక్ష విరాళం



విరాళం అందజేస్తున్న దయాకర్‌రెడ్డి

**సదాశివపేట, ఆగస్టు 29, ప్రభాతవార్త:** కృష్ణనగర్ హనుమాన్ మందిర్‌కు దయాకర్‌రెడ్డి సోమవారం లక్ష రూపాయలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయంను అభివృద్ధి చేసుకోవడానికి తాను ఎప్పుడు అండగా ఉంటామని బిజెపి నేత దయాకర్‌రెడ్డి అన్నారు. సదాశివపేట పట్టణంలోని కృష్ణనగర్ కాలనీలోని హనుమాన్ మందిరంలో దేవాలయ నిర్మాణానికి లక్ష రూపాయల నగదును విరాళంగా అందజేశారు. బిజెపి నాయకులు సామిరెడ్డి, కృష్ణగౌడ్, సత్యనారాయణ, ఆంజనేయులు, వినాయక్‌రెడ్డి పాల్గొన్నారు.

## కేతకీలో ఘనంగా ముగిసిన శ్రావణ మాస ముగింపు

**ఝరాసంగం, ఆగస్టు 29, ప్రభాతవార్త:** దక్షిణ కాశీగా ప్రసిద్ది చెందిన ఝరాసంగంలోని శ్రీ కేతకీ సంగమేశ్వరస్వామి ఆలయంలో శ్రావణ మాస ఉత్సవాలు సోమవారం ఘనంగా ముగిశాయి. ఉదయం నుండి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో శ్రావణ మాస ముగింపు సందర్భంగా స్వామి వారికి ముగింపు సందర్భంగా ఆలయంలో అభిషేకము, లక్ష బిల్వార్చన, అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

### చలన చిత్ర ప్రదర్శన షురూ

మనూ ఉర్దూ విశ్వవిద్యాలయంలో రెండు రోజులపాటు నిర్వహించే చలనచిత్ర ప్రదర్శన ప్రారంభమైంది. కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ ఇందిరాగాంధీ నేషనల్ ఫర్‌ది ఆర్ట్స్ సయుక్త ఆధ్వర్యంలో పార్టీషన్ హరర్స్ రిమెంబరెన్స్ డేను పురస్కరించు కుని పార్టీషన్ హరర్స్‌పై ఆధారపడి చిత్రాల ప్రదర్శన ఆడిటోరియంలో ప్రారంభించారు. చలనచిత్రోత్సవాల ప్రదర్శనను రచయిత, ఫిల్మ్‌మేకర్ డాక్టర్ చంద్ర ప్రకాశ్ ద్వివేది, ఐజీఎన్‌సీఏ సభ్యకార్యదర్శి సచ్చిదానందం జోషి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఇస్తి యాక్ అహ్మద్, ఇన్‌చార్జి వీసి ప్రొఫెసర్ సిద్దిఖీ మహ్మద్‌ల ఆధ్వర్యంలో ప్రారంభించారు.

# వినాయక చవితిని ప్రశాంతంగా జరుపుకోవాలి

## సిఐ భరత్‌కుమార్



మండపాల నిర్వాహకులకు సూచనలు చేస్తున్న దృశ్యం

**న్యాల్‌కల్, ఆగస్టు 29, ప్రభాతవార్త:** ఈ నెల 31వ తేదీ నుంచి ప్రారంభం కానున్న తొలి పూజలందుకునే గణనాథుడి నవరాత్రి ఉత్సవాలను జాగ్రత్తలు పాటిస్తూ ప్రశాంతంగా పండగ పర్వదినాలను జరుపుకునేందుకు ప్రతి ఒక్కరు తమ వంతు చర్యలు తీసుకోవాలని జహీరాబాద్ రూరల్ సిఐ భరత్‌కుమార్ అన్నారు. సోమవారం మండలంలోని హద్నూర్ గ్రామంలోని పోలీసు ఠాణా ఆవరణలో మండలంలోని ఆయా గ్రామాల్లోని గణేశ మండపాల నిర్వాహకులతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా రూరల్ సిఐ భరత్‌కుమార్, హద్నూర్ ఎస్‌ఐ వినయ్‌కుమార్‌లు మాట్లాడుతూ మండపాల వద్ద పాటించాల్సిన పద్ధతులపై అవగాహన కల్పించారు. కార్య క్రమంలో డిప్యూటీ తహసీల్దార్ విజయ్‌కుమార్, విద్యుత్ ఏఈ అశ్విని, మండల పంచాయితీ అధికారి నా గభూష ణం, ఆయా గ్రామాల గణేశ మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.



గణేశ మండపాల నిర్వాహకులకు సూచనలు చేస్తున్న సిఐ తోట భూపతి

### రాయికోడ్‌లో..



మాట్లాడుతున్న సిఐ భరత్‌కుమార్

**రాయికోడ్, ఆగస్టు 29, ప్రభాతవార్త:** ఈ నెల 31న తారీఖున ప్రారంభం కానున్న తొలిపూజలందుకునే విఘ్నేశ్వరుడి నవరాత్రి ఉత్సవాలను ఉత్సాహంగా, శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని జహీరాబాద్ రూరల్ సిఐ భరత్‌కుమార్ సూచించారు. సోమవారం మండల కేంద్రమైన రాయికోడ్‌లోని వ్యవసాయ మార్కెట్ కమిటి కార్యాలయ ఆవరణలో మండలంలోని ఆయా గ్రామాల్లోని గణేశ మండపాల నిర్వాహకులతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా సిఐ భరత్‌కుమార్ రాయికోడ్ ఎస్‌ఐ ఏడుకొండలుతో కలిసి మాట్లాడుతూ మండపాల వద్ద నిర్వాహకులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు.

### జహీరాబాద్‌లో..

**జహీరాబాద్, ఆగస్టు 29, ప్రభాతవార్త:** తొలి పూజలు అందుకునే పార్వతీ తనయుడు గణేశ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని జహీరాబాద్ సిఐ తోట భూపతి అన్నారు. సోమవారం మండల కేంద్రమైన మొగుడంపల్లి మండలంలోని గుడుపల్లి రైతు వేదికలో గణేశ మండపాల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ తోట భూపతి మాట్లాడుతూ పండగ ప్రశాంతంగా ముగిసేలా నిర్వాహకులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ప్రేమ్‌కుమార్, జడ్పీటిసి సభ్యులు అరుణమోహన్‌రెడ్డి, ఏఇఒ ప్రవీణ, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, వినాయక మండపాల నిర్వాహకులు, యువకులు పాల్గొన్నారు.

### ఝరాసంగంలో..

**ఝరాసంగం, ఆగస్టు 29, ప్రభాతవార్త:** వినాయక చవితి పండగను కులమతాలకు అతీతంగా సోదరభావంతో ప్రశాంత వాతావరణంలో జరుపుకుని ఆనందించాలని సిఐ భరత్‌కుమార్ అన్నారు. సోమవారం ఝరాసంగం పోలీస్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పండగను అందరు కలిసి మెలిసి శాంతి యుతంగా జరుపుకోవాలని, ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరుగకుండా చూడాలన్నారు. సమావేశంలో ఎస్‌ఐ రాజేందర్‌రెడ్డి, ఆయా వినాయక మంటపాల నాయకులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



మట్టి గణపతులను పంపిణీ చేస్తున్న దృశ్యం

## అదనపు కలెక్టర్ చేతుల మీదుగా మట్టి గణపతి విగ్రహాల పంపిణీ

**సంగారెడ్డి బ్యూరో, ఆగస్టు 29, ప్రభాతవార్త:** తెలంగాణ ఎన్జీవోల సంఘం సంగారెడ్డి జిల్లాలో సోమవారం నాడు మట్టి గణపతి విగ్రహాల పంపిణీ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాజర్షి షా, టీఎన్జీఎస్ జిల్లా అధ్యక్షులు సుశీల్ బాబు లతో కలిసి మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ మట్టి విగ్రహాన్ని పూజించాలని, మట్టి విగ్రహానాన్ని పూజించడంతో కాలుష్యాన్ని నివారించినట్లు అవుతుందని అన్నారు. సంగారెడ్డి జిల్లాలోని ప్రతి ఒక్కరు మట్టి విగ్రహాన్ని పూజించుకోవాలని దానివల్ల కాలుష్యాన్ని దూరంచేయాలని అదనపు కలెక్టర్ ప్రజలకు సూచించారు. ప్రభుత్వ ఉద్యోగులందరికి టీఎన్జీవో ఆధ్వర్యంలో మట్టి విగ్రహాలను అనపు కలెక్టర్ రాజర్షి షా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రవి, శ్రీనివాస్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు వెంకటరెడ్డి, కోశాధికారి శ్రీకాంత్, హాస్టల్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గౌస్, పట్టణ అధ్యక్షులు శ్రీనివాస్, సెక్రటరీ భాస్కర్, ఆర్అండ్‌బి రాష్ట్ర అధ్యక్షులు జనార్దన్, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం



బహుమతులు ప్రదానం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే చింత ప్రభాకర్

**సంగారెడ్డి మున్సిపాలిటీ, ఆగస్టు 29, ప్రభాతవార్త:** మేజర్ ధ్యాన్‌చంద్ జయంతి పురస్కరించుకొని అంబేద్కర్ స్టేడియం సంగారెడ్డిలో నిర్వహించిన "జాతీయ క్రీడ దినోత్సవ" వేడుకలకు మాజీ ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరై విజేతకలు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎస్ఓ రామ్‌చందర్‌రావు, డివైఎస్ఓ కార్యాలయం సూపరింటెండెంట్ జావీద్ అలీ, అథ్లెటిక్ సెక్రటరీ, బుచ్చిరెడ్డి, సీడీసీ చైర్మన్ విజయేందర్‌రెడ్డి, మాజీ సీడీసీ చైర్మన్ వెంకన్న, పట్టణ అధ్యక్షులు జలేందర్, స్విమ్మింగ్ కోచ్ శ్రీనివాస్ గౌడ్, జిమ్నాస్టిక్ కోచ్ బి దేవిక, డీవైఎస్ఓ సిబ్బంది, హాకీ కోచ్ తదితరులు పాల్గొన్నారు.

## తెరాస హయాంలోనే గ్రామాల అభివృద్ధి : ఎమ్మెల్యే



సీసీ రోడ్లకు భూమిపూజ చేస్తున్న దృశ్యం

**సిర్గాపూర్, ఆగస్టు 29 ప్రభాతవార్త:** తెరాస హయాంలోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని నారాయణఖేడ్ ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం సిర్గాపూర్ మండలంలోని రూప్లాతండా, గైరాన్‌తండాకు మన ముఖ్యమంత్రి కేసీఆర్ రూ.20 లక్షలు సీసీ రోడ్లకు మురుగు కాల్వల నిర్మాణం కొరకు నిదులు మంజూరు చేశారని అన్నారు. రూప్లాతండా, గైరాన్‌తండాలో నూతనంగా సీసీ రోడ్లకు, మురుగు కాల్వలకు భూమి పూజ చేసి నిర్మాణ పనులను ప్రారంభించారు. ఎంపీపీ అధ్యక్షులు మహిపాల్‌రెడ్డి, జడ్పీటీసీ సభ్యులు రాఘవరెడ్డి, వైస్ ఎంపీపీ మాదవరావుపాటిల్, ఎంపీటీసీ కృష్ణాగౌడ్, సర్పంచ్‌లు శంకర్, భారతి రామారావు, వసంత్, తెరాస నాయకులు, తదితరులు ఉన్నారు.

## తెరాస పార్టీలో చేరిక

**నారాయణఖేడ్, ఆగస్టు 29 ప్రభాతవార్త:** తెరాస ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులకు చూసి తాము కాంగ్రెస్ పార్టీ నుంచి తెరాస పార్టీలో చేరుతున్నట్లు ఖేడ్ మండల పరిధిలోని చాందాపూర్ గ్రామానికి చెందిన యువకులు ప్రభాకర్, శ్రీకాంత్, రజినీకాంత్, రాజు, శ్రీనివాస్, పరమేశ్వర్‌లు అన్నారు. సోమవారం ఎమ్మె ల్యే ఎం. భూపాల్‌రెడ్డి సమక్షంలో తెరాస పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే ఎం. భూపాల్‌రెడ్డి తెరాస పార్టీ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీటీసీ ప్రభాకర్ యాదవ్, కురుమ యువత నాయకులు దత్తు ఉన్నారు.

**ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి పరామర్శ:** నారాయణఖేడ్ మున్సిపాలిటీ పరిధిలోని ఎనిమిదవ వార్డుకు చెందిన తోలకంటి సాయిలు కుమారుడు కరుణకర్ మృతి చెందాడు. సోమవారం ఎమ్మెలేన ఎం.భూపాల్‌రెడ్డి మరణ వార్త తెలుసుకుని వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులకు పరామర్శించారు. వారికి మనో ధైర్యాన్ని ఇచ్చారు. ఎల్లవేళలా అండగా ఉంటామని ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి వారికి భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట తెరాస నాయకులు తదతరులు ఉన్నారు.

## అభివృద్ధికి ఆకర్షితులై టీఆర్ఎస్‌లో చేరికలు

### -మున్సిపల్ కౌన్సిలర్ చంద్రారెడ్డి

**పటాన్‌చెరువు, ఆగస్టు 29, ప్రభాతవార్త:** టీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణలో చేపడుతన్న అభివృద్ధికి ఆకర్షితులై ఆయా రాజకీయ పార్టీల నుంచి టీఆర్ఎస్‌లో చేరేందుకు ఉరకలు వేస్తున్నారని బొల్లారం మున్సిపల్ కౌన్సిలర్ వి చంద్రారెడ్డి అన్నారు. సోమవారం బొల్లారం మున్సిపల్ పరిధిలోని బీసీ కాలనీకి చెందిన 30 మంది టీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ చంద్రారెడ్డి టీఆరస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతం పలికారు. కార్యక్రమంలో కౌన్సిలర్ గోపాలమ్మ, శేఖర్, టీఆర్ఎస్ నాయకులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.



టీఆర్ఎస్‌లో చేరిన వారికి కండువాలు కప్పుతున్న కౌన్సిలర్ చంద్రారెడ్డి



నోటు పుస్తకాలు పంపిణీ చేస్తున్న వెన్నవరం భూపాల్‌రెడ్డి

## అన్ని దానాల్లో.. విద్యాదానం గొప్పది

### శాసనమండలి మాజీ చైర్మన్ వెన్నవరం భూపాల్‌రెడ్డి

**రామచంద్రాపురం, ఆగస్టు 29, ప్రభాతవార్త:** రామచంద్రాపురం పట్టణంలోని గీతా భూపాల్‌రెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం దాదాపు 65 వేల నోటు పుస్తకాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శాసనమండలి మాజీ చైర్మన్ వెన్నవరం భూపాల్‌రెడ్డి విచ్చేసి విద్యార్థులకు నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని దానాల్లో విద్యాదానం గొప్పదని, పేద వర్గాలకు ఎలాంటి సహాయం చేసిన ప్రయోజకం తాత్కాలికంగా ఉంటుందని అన్నారు. చదువుకోవడానికి సహాయం చేయడం ద్వారా దీర్ఘకాల ప్రయోజనం ఉంటుందని, విద్యార్థులు వారి భవిష్యత్తును నిర్మించేకునేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. కాబట్టి దాతలు విద్యార్థుల అవసరాలను తీర్చేందుకు ముందుకు వచ్చి సహాయ సహకారాలను అందించాలని ఆయన కోరారు. కళాశాలలోని సమస్యలను పరిష్కరించేందుకు స్థానిక నా యకులు, దాతలుగా ముందుకు రావాలని కోరగా, అప్పారావు సీసీ కెమెరాలు ఏర్పాటుకు, విద్యార్థులు కూర్చోడానికి బెంచీలు ఏర్పాటుకు సిఎన్ఎన్‌రెడ్డి, రాఘవరావు రావడంతో వారిని అభినందించారు. మోహన్‌రెడ్డి కళాశాలలో గ్రీనరీ ఏర్పాటుకు, సభా వేదిక అభివృద్ధికి సహకరిస్తారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఉమామహేశ్వర్‌రావు, టీఆర్ఎస్ సీనియర్ నాయకులు బి నగేష్ యాదవ్, వి ఆదర్శ్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ అంజయ్య, పరేమేష్ యాదవ్, బూన్, అప్పల భాస్కర్, బేకు యాదయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పేదలకు భరోసా ఆసరా పెన్షన్లు : ఎమ్మెల్యే



పెన్షన్ మంజూరు పత్రాలను అందజేస్తున్న దృశ్యం

**జిన్నారం, ఆగస్టు 29, ప్రభాతవార్త :** పేదలకు ఆసరా పెన్షన్లు భరోసాగా నిలుస్తున్నాయని పటాన్‌చెరువు శాసన సభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని ఆయా గ్రామాల్లో లబ్ధిదారులకు ఆసరా పెన్షన్లు అందచేశారు.

మాదారం గ్రామంలో 30లక్షల రూపాయలతో నిర్మించనున్న సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజి పనులకు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి టిఆర్ఎస్ నాయకులు సురేందర్‌రెడ్డితో కలిసి పూజా కార్యక్రమాలు నిర్వహించి పనులకు శ్రీకారం చుట్టారు. నల్తూర్ గ్రామంలో 20లక్షల వ్యయంతో నిర్మిస్తున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రరోడ్డులకు స్థానిక సర్పంచ్ జనార్ధన్, పాలవ వర్గ సభ్యులతో కలిసి పనులకు ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో తహసీల్దార్ దశరత్, ఎంపిడిఓ రాములు, జిల్లా పరిషత్ ఉపాధ్యక్షులు ప్రభాకర్, ఎంపిపి అధ్యక్షులు రవీందర్‌రెడ్డి, సర్పంచులు లావణ్య శ్రీనివాస్‌రెడ్డి, సురేందర్‌గౌడ్, పులిగిల్ల ప్రకాచారి, కొరవి ఆంజనేయులు, ఖదీర్, రేఖ కృష్ణ, జనార్దన్, శివరాజ్, ప్రశాంత్, నరేందర్, వెంకటేశ్ గౌడ్, లావణ్య నరేష్, జనబాయి, రాజేష్ పాల్గొన్నారు.

## హుగ్గెల్లి తండాలో సిసి రోడ్డుకు శ్రీకారం

### -ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు

**జహీరాబాద్, ఆగస్టు 29, ప్రభాతవార్త:** మండలంలో హుగ్గెల్లి తండా, రాయిపల్లి, శేకాపూర్, హోతి(బి) గ్రామాల్లో సోమవారం ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు సిసి రోడ్డు పనులను ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో ఆత్మ కమిటి చైర్మన్ పెంటారెడ్డి, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు రాములు, సర్పంచ్‌లు రాజు, శెట్టి రాథోడ్, సుక్కమ్మ, ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షులు నారాయణ, ఎస్టీ, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు హిరు రాథోడ్, రాజు, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు తాజుద్దీన్, నాయకులు మచ్చేందర్, గోవర్దన్‌రెడ్డి, అమిత్,శెట్టి రాథోడ్, పర్వేజ్, హమీద్, మోహన్‌రెడ్డి, ఇజ్రాయిల్ బాబి తదితరులు పాల్గొన్నారు.

## మట్టి వినాయకులను పూజిద్దాం-పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

### -మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి

**అమీన్‌పూర్, ఆగస్టు 29, ప్రభాతవార్త:** మున్సిపల్ పరిధిలోని కార్యాలయంలో వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని మట్టి వినాయక విగ్రహాలను మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి సోమవారం పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాతావరణ కాలుష్యంతో పాటు నీటిలో కలిసి వినా యక విగ్రహాలు ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్ గాని కెమికలతో కూడుకున్న కలర్లకు సంబం ధించిన వినాయకుల విగ్రహాలను నీటిలో వితరణ చేసినప్పుడు వాటిలో ఉన్నటువంటి జీవరాసులన్నీ చనిపోవడం వల్ల భూగర్భ జలాలు కూడా కలుషితం అయ్యే ప్రమాదం ఉందన్నారు. మట్టి వినాయక విగ్రహాలను పూజించాలని, పర్యావరణ పరిరక్షణకు అందరు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ సుజాత, వార్డు కౌన్సిలర్ మల్లేష్, టిఆర్ఎస్ నాయకులు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంక్ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

### బ్యాంకర్లతో సీనియర్ సివిల్ జడ్జి సూరి కృష్ణ

**జహీరాబాద్, ఆగస్టు 29, ప్రభాతవార్త:** సెప్టెంబర్ 17న నిర్వహించనున్న స్పెషల్ బ్యాంక్ లోక్ అదాలత్‌ను బ్యాంక్ అధికారులు సద్వినియోగం చేసుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటి చైర్మన్ కే సూరిక్రిష్ణ సూచించారు. సోమవారం పట్టణంలోని కోర్టు కాంప్లెక్స్‌లో ఆయా బ్యాంక్ అధికారులతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా సూరి క్రిష్ణ మాట్లాడుతూ ఖాతాదారులకు లోక్ అదాల త్‌తో కలిగే ప్రయోజనాలపై వివరించాలన్నారు. న్యాయవాదులు శ్రీనివాస్ ఖన్నా, లీగల్ సర్వీసెస్, కోర్టు సిబ్బంది, బ్యాంక్ అధికారులు పాల్గొన్నారు.

## నేడు మండలంలో ఆసరా పెన్షన్ల పంపిణీ

**న్యాల్‌కల్, ఆగస్టు 29, ప్రభాతవార్త:** ఈ నెల 30వ తారీఖున మండలంలోని ఆయా గ్రామాల్లోని లబ్దిదారుకు ఎమ్మెల్యే కొనింటి మణిక్‌రావు ఆసరా పెన్షన్ మంజూరు పత్రాలను పంపిణి చేయనున్నట్లు ఇంచార్జి ఎంపిడిఓ సుమతి పేర్కొన్నారు.



దివ్యాంగులకు బస్‌పాస్‌ను అందజేస్తున్న ఆర్టీసీ అధికారులు

## రేగోడ్‌లో దివ్యాంగులకు బస్‌పాస్ మేళా

**రేగోడ్, ఆగస్టు 29, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన రేగోడ్‌లో సోమవారం నాడు మండల దివ్యాంగుల బస్‌పాస్ మేళా కార్యక్రమాన్ని నిర్వహించారు. నారాయణఖేడ్ డిపో మేనేజర్ బక్షి నాయక్ ఆదేశాలమేరకు ఐకేపీ ఎంపీఎం సంగీత అధ్యక్షతన దివ్యాంగుల సమావేశాన్ని నిర్వహించారు. దివ్యాంగుడు రవి, హనుమంతు, శంకర్ అదే విధంగా 20 మంది దివ్యాంగులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ సెల్ ఇంఛార్జ్ పాండు, జంగం సంగమేశ్వర్, ఐకేపి సిబ్బంది సునిత, కిష్టయ్య, కంప్యూటర్ ఆపరేటర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. బస్‌పాస్‌లు తీసుకొనని దివ్యాంగులు 9441071134, 7382830800 లను సంప్రదించాలని వారు కోరారు.

## గంగోజిపేటలో ఆసరా పెన్షన్ పత్రాల పంపిణీ



పెన్షన్ పత్రాలను పంపిణీ చేస్తున్న దృశ్యం

**పుల్కల్, ఆగస్టు 29, ప్రభాతవార్త:** ఉమ్మడి పుల్కల్ మండలంలోని గంగోజిపేట గ్రామంలో సోమవారం టిఆర్ఎస్ నాయకులు ఆసరా పెన్షన్ మంజూరు పత్రాలను ఇంటింటికి తిరిగి పంపిణి చేశారు. అందోల్ శాసన సభ్యులు చంటి క్రాంతి కిరణ్ సూచనల మేరకు జిల్లా ఎస్‌సి, ఎస్టీ అట్రాసిటీ, విజిలెన్స్ మానిటరింగ్ కమిటి సభ్యులు కాశపగ ఇమ్మయ్య, గ్రామ కమిటి టిఆర్ఎస్ అధ్యక్షులు ప్రసాద్, నాయకులు నగేష్, యాదయ్య కుమ్మరి, మైనోద్దిన్‌లు మంజూరు పత్రాలను లబ్దిదారుల ఇండ్లకు చేరుకుని లబ్దిదారులకు అందచేశారు.

## రాయికోడ్‌లో ఘనంగా క్రీడా దినోత్సవం



క్రీడల్లో పాల్గొన్న విద్యార్థుల దృశ్యం

**రాయికోడ్, ఆగస్టు 29, ప్రభాతవార్త:** మండల పరిధిలోని నాగ్వార్ గ్రామ శివారులోని శ్రీ వివేకానంద ఉన్నత పాఠశాలలో సోమవారం జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. హాకీ మాంత్రికుడు ధ్యాన్ చంద్ 117వ జయంతిని పురస్కరించుకుని క్రీడా దినోత్సవంగా జరుపుకుంటూ వస్తున్నాం. ఇందులో భాగంగా పాఠశాలలో ధ్యాన్ చంద్ చిత్ర పటానికి పూజా కార్యక్రమాలు నిర్వహించి నివాళులు అర్పించారు. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### శివంపేట పాఠశాలలో..

**చౌటకూరు, ఆగస్టు 29, ప్రభాతవార్త:** మండలంలోని శివపేట పాఠశాలలో సోమవారం క్రీడా, తెలుగు భాష దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ అభిప్రాయాలను వ్యక్త పరిచారు. ఉపాధ్యాయుల ప్రత్యేకతలను విడమర్చి వివరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వినాధరి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## షెడ్డు నిర్మాణానికి రూ.5లక్షల విరాళం

**అమీన్‌పూర్, ఆగస్టు 29, ప్రభాతవార్త:** మున్సిపల్ పరిధిలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జునస్వామి ఆలయ ప్రాంగణంలో భక్తుల సౌకర్యార్థం కొరకు నూతనంగా నిర్మించనున్న షెడ్డు పనుల కొసం మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి ఐదు లక్షల రూపాయల విరాళం అందజేశారు. సోమవారం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి సహాయ సహకారాలతో దేవాలయం అభివృద్ధి పథంలో ముందుకు తీసుకొని వెళ్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మన్ తులసిరెడ్డి, ఆలయ ఈవో శశిధర్, సర్కిల్ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్లు బాలరాజ్, మల్లేశం, నవనీత జగదీష్, యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.



షెడ్డు నిర్మాణ పనులను పూజలు నిర్వహిస్తున్న మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి